వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 220 సోమవారం | 04 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా మాలోత్ కవిత

**ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**హర్షం వ్యక్తం చేసిన పార్టీ క్యాడర్**

మానుకోట పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితను బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సోమవారం ప్రకటించారు. మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ పోటీ నుంచి తప్పుకోగా మాలోత్ కవితకు మార్గం సుగమమైంది. బీఆర్ఎస్ డోర్నకల్ మండల అధ్యక్షుడు నున్న రమణ, సొసైటీ చైర్మన్ భిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు బోయినపల్లి వెంకన్న హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో కవితను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ సెగ్మెంట్ లో మరోమారు కవిత గెలుపునకు తామంతా కృషి చేస్తామన్నారు.- వరంగల్ వాయిస్, హైదరాబాద్


8లో..

## పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి**

**వరంగల్‌లో 2750 కుటుంబాలు సీపీఐలో చేరిక**


2లో

## గట్టమ్మ పూజారులపై దాడి

**నిందితులపై కేసు నమోదు చేయాలి**


8లో

## ప్రజావాణిలో వినతుల స్వీకరణ

**ప్రజల నుంచి 207 దరఖాస్తులు**



# అగ్గి అంటుకుంటే బుగ్గే..

**వరంగల్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు**

**జాగ్రత్తలు పాటించకుంటే మసే**

**సవాల్‌గా మారుతున్న నివారణ చర్యలు**

**ముందు జాగ్రత్తలే శ్రేయస్కరం..**

జిల్లాలో రోజురోజుకు ఎండలు ఎక్కువ అవుతు న్నాయి. ఏ చిన్న అగ్ని ప్రమాదం సంభవించినా పెనుముప్పుగా మారే అవకాశం లేకపోలేదు. కాస్తంత ఏమరుపాటుతో.. చిన్నచిన్న తప్పిదాలతో.. దావాగ్నిగా మారితే లక్షల రూపాయల ఆస్తులు, విలువైన ప్రాణాలు బుగ్గి పాలుకావాల్సిందే. ముదురుతున్న ఎండలతో అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే నివారించడం సవాల్‌గా మారుతుంది. వరంగల్ నగరంలో ఇటీవల వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలతో నగర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.
- వరంగల్ వాయిస్, ప్రతినిధి







వివరాలు 2వ పేజీలో..

# అగ్గి అంటుకుంటే బుగ్గే..





**వరంగల్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు**
**జాగ్రత్తలు పాటించకుంటే మసే**
**సవాల్‌గా మారుతున్న నివారణ చర్యలు**
**ముందు జాగ్రత్తలే శ్రేయస్కరం..**

**వరంగల్ వాయిస్, ప్రతినిధి:** జిల్లాలో రోజురోజుకు ఎండలు ఎక్కువ అవుతు న్నాయి. ఏ చిన్న అగ్ని ప్రమాదం సంభవించినా పెనుముప్పుగా మారే అవకాశం లేకపోలేదు. కాస్తంత ఏమరుపాటుతో.. చిన్నచిన్న తప్పిదాలతో.. దావాగ్నిగా మారితే లక్షల రూపాయల ఆస్తులు, విలువైన ప్రాణాలు బుగ్గి పాలుకావాల్సిందే. ముదురుతున్న ఎండలతో అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే నివారించడం సవాల్‌గా మారుతుంది. వరంగల్ నగరంలో ఇటీవల వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలతో నగర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా వరంగల్ మహనగరంలో అంతకుఅంతకూ షాపింగ్ కాంప్లెక్స్, హెటళ్లు, భారీ వస్త్ర దుకాణాలు, ఇతర వాణిజ్య సంస్థలు ఇబ్బడి మబ్బడిగా వెలుస్తున్నాయి. దీంతో అందులో ఫైర్ సేఫ్టీకి తీసుకోవాల్సిన చర్యల పట్ల ఉదాసీన వైఖరితో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇలా ప్రతీ సంవత్సరం వేసవి వచ్చిందంటే చాలు అగ్నిప్రమాదాలు నిత్య కృత్యమవుతున్నాయి. మొన్న హరిత హెటల్‌లో జరిగిన ప్రమాదం మరువక ముందే మళ్లీ నేడు నగరంలోని ఓ రిఫ్రిజిరేట్ షాపులో చోటుచేసుకున్న అగ్నిప్రమాదమే పెద్ద ఉదాహరణగా చెప్పొచ్చు .. సంస్థల యాజమానులు చేపట్టాల్సిన ఫైర్ సేఫ్టీ పట్ల సంబంధిత శాఖ అధికారులు అవలంభిస్తున్న ఉదాసీన వైఖరే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం.

### హరిత హెటల్‌లో అగ్ని ప్రమాదం..

వరంగల్ నగరంలోని హరిత హెటల్లో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కిచెన్‌లో అకస్మాత్తుగా మంటలు గా చెలరేగాయి.ఈ సంఘటనతో హెటల్ సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమై మంటలను సిబ్బంది ఆర్పివేశారు. దాంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ అగ్నిప్రమాదంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### నేడు రిఫ్రిజిరేట్ షాపులో..

హనుమకొండ నయీంనగర్‌లో ఓ రిఫ్రిజిరేటర్ రిపేరింగ్ షాపులో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. షాపులో ఆకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు ఎగసిపడ్డాయి. వెంటనే షాప్ యజమాని గమనించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. షాపులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

### గతంలో రొహిణి ఆసుపత్రిలో భారీ ప్రమాదం..

గతంలో రోహిణీ ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని రెండు, మూడో అంతస్తుల్లో మంటల కారణంగా దట్టమైన పొగలు కమ్ముకొని, రోగులకు ఊపిరాడని పరిస్థితి ఏర్పడింది. అత్యవసర విభాగం, ఇతర విభాగాల్లో చికిత్స పొందుతున్న సుమారు 200 మంది రోగులు ప్రాణభయంతో నరకయాతన అనుభవించారు. ఓ రోగి దుర్మరణం పాలయ్యాడు. హఠాత్తుగా చెలరేగిన మంటల కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు విలవిల్లాడారు. బంధువుల సాయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటపడ్డారు. రోగులు, బంధువుల రోదనలతో ఆ ప్రాంగణమంతా భీతావహంగా మారింది. అయితే ఆ సమయంలో అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల భారీ ప్రాణ నష్టం తగ్గింది.
మే 2020లో హనుమకొండలోని కళ్యాణి లక్ష్మి షాపింగ్ మాల్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగింది.

### మరిచిపోలేని బాణసంచా గోడౌన్ ఘటన.

వరంగల్ నగరంలోని కోటి లింగాల దేవాలయం సమీపంలోని బాణసంచా గోడౌన్‌లో జూలై 4, 2018 భారీ అగ్నిప్రమాదం చోటుచేసకుంది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. పలువురి కొలుకోలేని విధంగా గాయపడి విధి వంచితులుగా మిగిలిపోయారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ఇది అతిపెద్ద అగ్నిప్రమాద ఘటనగా మిగిలిపోయింది.







### ముందు జాగ్రత్తలే శ్రేయస్కరం..

ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటే వాటిని నివారించడానికి ఫైర్ ఇంజన్లు సకాలంలో వచ్చే అవకాశం లేదు. వచ్చిన వాటికి నీరు అందుబాటులో ఉండే పరిస్థితులు కన్పించడం లేదు. ఇదే జరిగితే అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు, షాపులు, వాటిల్లోని విలువైన సామగ్రి కాలిబూడిద కావడంతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం సంభవించే అవకాశముంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే శ్రేయస్కరం. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తమ మొబైల్ లేదా ఫోన్ ద్వారా 101కు కాల్‌చేసి సంబంధిత ప్రమాద, చిరునామా విషయంలో స్పష్టమైన వివరాలు తెలియజేస్తే అగ్ని మాపక సిబ్బంది అక్కడికి వచ్చి ప్రమాదాలను నివారించడానికి ఆస్కారముంటుంది.

### స్కూల్స్, షాపింగ్ మాల్స్, ఆసుపత్రుల్లో..

వరంగల్ నగరంలో ఇబ్బడి మబ్బడిగా స్కూల్స్, షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు వెలిశాయి. వీటిలో ఫైర్ సేఫ్టీ చర్యలు కత్తిమీద సాములాంటిదే. కొన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటే అగ్నిప్రమాదాలకు కొంత మేరకు దూరంగా ఉండవచ్చు. స్కూల్స్, షాపింగ్ మాల్స్, ఆసుపత్రుల్లో ఆర్‌సీసీ కప్పును మాత్రమే వాడాలి. ఫైర్ అలార్మం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమున్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలి. సెల్లార్లలో ఆటోమెటిక్ స్ప్రింక్లర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా బయటపడాలో అందరికీ తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలి. ఐఎస్ఐ మార్క్ కలిగిన ఎలక్ట్రికల్ సామగ్రి మాత్రమే వినియోగించాలి. బయటికి వచ్చే మార్గాల్లో మెట్లు, తలుపుల వద్ద ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలి. తాటి ఆకులు, గడ్డితో చేసిన పైకప్పులను వినియోగించరాదు. ఎలక్ట్రికల్ షార్ట్‌సర్క్యూట్ జరగకుండా మినీ పీహెచ్‌ఆర్ స ర్క్యూట్ బ్రేకర్స్‌ను అమర్చాలి. ఫ్లేమ్ ఫ్రూఫ్ మోటార్ స్పార్క్ స్విచ్‌లను మా త్రమే వినియోగించాలి. ప్రమాదాలను ఆరికట్టడానికి సరిపడా నీటిని, ఫిక్స్‌డ్ ఫైర్‌ఫైటింగ్ ఎక్స్‌టింగ్విషర్స్‌ను నిబంధనల మేరకు ఎప్పుడూ సిద్ధంగా ఉంచా లి. ఫైర్‌ఎవాక్యుయేషన్ డ్రిల్లులను ప్రతి మూడు నెలలకోసారి పరిశీలించాలి.


# గట్టమ్మ పూజరులపై దాడి

**నిందితులపై కేసు నమోదు చేయాలి**

**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని సమీపంలో ఉన్నటువంటి గట్టమ్మ దేవాలయంపై కొందరు కన్నేశారు. మూడు సంవత్సరాల క్రితం జాకారం గ్రామానికి చెందిన కొంతమంది ముదిరాజులు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నట్లు సమాచారం. కొంతమంది రాజకీయం చేస్తూ ఈ గొడవలకు దిగారని పలువురు ఆదివాసీలు మండిపడుతున్నారు. సోమవారం ముదిరాజు కులస్తులు–నాయక్ పోడు పూజారులు మధ్య ఘర్షణ మొదలై, వివాదాలకు దారి తీసింది. అది తెలుసుకున్న ములుగు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ప్రస్తుతానికి గొడవ సద్దుమణిగేలా చేశారు. దీనిపై విచారణ చేపడతామని పోలీసులు పేర్కొనారు. నాయక్ పోడు పూజారులకు కొంతమంది సంఘీభావం తెలుపుతూ వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా జాకారం గ్రామ పంచాయతీ ముదిరాజు కులస్తులు గట్టమ్మ దేవాలయంపై కన్ను వేసి అక్కడి ఆర్థిక వనరులను దోచుకొనేందుకు సిద్ధమయ్యారని ఆరోపిస్తున్నారు. గట్టమ్మ దేవాలయాన్ని వివాదం చేస్తూ స్థానిక ములుగు నాయకపోడ్ లపై రాజకీయ అండదండలతో ఇబ్బందులకు గురి చేస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం దాడికి పాల్పడ్డ జాకారం ముదిరాజులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. బాధితులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పోరాట సమితి, పోడ్ దెబ్బ డిమాండ్ చేయడంతో పాటు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తోంది. స్థానిక ములుగు జిల్లా పోడ్ దెబ్బ నాయకత్వం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు మనోధైర్యాన్ని అందించాలని కోరారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి**



**వరంగల్ వాయిస్, ములుగు :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జి అన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 02 వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మహేందర్ జి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో 3,092 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని, 200 మంది ఇన్విజిలేటర్లు , 21 మంది చీఫ్ సూపర్ వైజర్స్ , ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి ఫోన్లు అనుమతి లేదని, పరీక్ష ఇన్విజిలేటర్లు కూడా ఫోన్ ఉపయోగించకూడదని , పోలీస్ సిబ్బంది పరీక్ష హాల్ లోపలికి అనుమతి లేదన్నారు. పరీక్షలు జరుగుతున్నా సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ఉండేవిధంగా చూడాలని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పనిని, జిల్లా వైద్య అధికారి అలేం అప్పయ్య, డీఈ నాగేశ్వర్ రావు, డీపీఓ స్వరూప రాణి, సైన్స్ అధికారి జయదేవ్, శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా శ్రీలత



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రానికి చెందిన వేములపల్లి శ్రీలతను సోమవారం భారతీయ జనతా మహిళా మోర్చా ఆత్మకూర్ మండల అధ్యక్షురాలిగా నియమించారు. ఈ నియామకం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని, అదేవిధంగా నా మీద నమ్మకంతో అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసర్ విజయ చందర్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు, మండల కార్యదర్శులు జిట్టే మధు, భయ్యా పైడి, పిసాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి

### మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు



**వరంగల్ వాయిస్, నడికూడ :** గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులు చేపట్టామని నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడిచిన ఐదు సం"లలో 2019 ఫిబ్రవరి 2 న ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలలో ఆరోగ్య భరితమైన వాతావరణ ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఇప్పటికీ పూర్తిచేసిన నూతన గ్రామ పంచాయతీ భవన నిధులు, మన ఊరు – మన బడి, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పూర్తిచేసిన నిధులు సుమారు రూ. 50 లక్షల నిధులు రాలేదన్నారు. ఇప్పటి వరకు అభివృద్ధి కోసం తెచ్చిపెట్టిన డబ్బులకు వడ్డీలు కట్టలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మాపై దయ చూపి, చేసిన పనుల సంబంధిత పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మునుముందు ఎవరూ కూడా గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడేవారు ఉండరన్నారు. అలాగే అధికారులు కూడా సర్పంచుల సమస్యలను ఉన్నతధికారుల దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలపాలని కోరారు. బిల్లులు చెల్లించని పరిస్థితులుంటే ఆత్మహత్యలే శరణ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి మాజీ సర్పంచులను అందరిని ఆదుకోవాలని నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

## ట్యాంక్ బండ్‌పై జయశంకర్ సార్ విగ్రహం పెట్టాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పై ప్రతిష్టించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సుబేదారిలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దశ దిశ చూపించి ఉద్యమానికి ఊపిరిలూదిన జయశంకర్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్పై పెట్టాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నామన్నారు. జయశంకర్ సార్ ని సమున్నతంగా గౌరవించుకునే విధంగా జయశంకర్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించే విషయంలో సానుకూలమైన నిర్ణయాన్ని తొందర్లోనే ప్రకటిస్తారని ఆశిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నరేందర్ పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్స్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలి



### కాంగ్రెస్ అధిష్టానానికి క్రిస్టియన్స్ వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నో ఏండ్ల నుంచి దళిత క్రిస్టియన్ సమాజానికి అందరికి అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పలుపంచుకుంటు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం సేవ చేస్తున్న సేయింట్ పాల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సునీత–అనంద్ కుమార్‌కు, ఎస్సీ డిపార్ట్ మెంట్ చైర్మన్, పేదల డాక్టర్‌గా వరంగల్ జిల్లాకు సూపరిచితులైన రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు నిరంతరం సేవ చేస్తున్న డాక్టర్.పెరుమాండ్ల రామకృష్ణలో ఎవరికైన ఒకరికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాహించాలిందిగా టీపీసీసీ, ఏఐసీసీ పెద్దలను వరంగల్ ట్రై సిటీ క్రిస్టియన్స్ ఫెలో షిప్ నాయకులు కోరారు. అంతే కాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలల్లో దళిత క్రిస్టియన్స్ ఓట్లు ఎక్కువగా ఉండడం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 కాంగ్రెస్ పార్టీ స్థానాలను కైవసం చేసుకోగలిగిందని తెలిపారు. దళిత క్రిస్టియన్ పై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలంటే న్యాయపరంగా చట్టసభల్లో ప్రశ్నిస్తూ మన హక్కుల కాపాడే క్రిస్టియన్ వర్గానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే పార్టీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా సునీత –అనంద్ కుమార్, లేదా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అయినా టికెట్ కేటాహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవ డాక్టర్ డి ఐసక్ అధ్యక్షుడు బిషప్ జాన్ మార్కెండేయ్, చైర్మన్ రెవ డాక్టర్ ఎం జోసెఫ్ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేల్, ఆర్గనైసింగ్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ లాజరస్, ఈసీ మెంబర్ పాస్టర్ వినయ్, యూత్ డైరెక్టర్ పాస్టర్ సంతోష్, పాస్టర్ రంజిత్, జన్ను దేవానందం, వల్లలా జగన్ గౌడ్, సామజిక వేత్త తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకే ఎంపీ టికెట్ కేటాయించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికలలో వరంగల్ ఎంపీ టికెట్ ను ఉద్యమకారులకు కేటాయించాలని కేసీఆర్, కేటీఆర్ లకు డాక్టర్.బొల్లి కొండ వీరేందర్ విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులను చట్టసభలకు పంపించినట్లుగానే, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులను చట్టసభలకు పంపించాలన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కేసులు పెట్టిన, నిర్బంధాలు విధించిన స్వరాష్టమే ధ్యేయంగా పనిచేశామని గుర్తు చేశారు. అనేక సందర్భాల్లో జైలు జీవితం గడిపామని, అలాంటి మాకు వరంగల్ ఎంపీ టికెట్ ను కేటాయించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి పదవులు రాకున్నా కమిట్ మెంట్ తో పని చేస్తూ పార్టీ క్రమశిక్షణకు లోబడి ఉన్నామని చెప్పారు. మా నిబద్ధతను గుర్తించి వరంగల్ పార్లమెంటు టికెట్ ను ఉద్యమకారులైన ఉన్నత విద్యావంతులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు, కనీసం పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు టికెట్ ఇవ్వద్దన్నారు. ఉద్యమకారులకు టిక్కెట్ ఇస్తే కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బోడ డిన్న, జోరిక రమేష్, బండి రజిని కుమార్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అభినవ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను అభినవ్ భాస్కర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, ఆర్టీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధ్యక్షుడు నమిండ్ల హరీష్, వరంగల్ జిల్లా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కెల్లి పవన్ కళ్యాణ్, వరంగల్ జిల్లా యువజన ఉపాధ్యక్షులు మంద ప్రవీణ్, బోయిని నగేష్ సురేష్, మనోజ్, అరుణ్ కుమార్, సిలువేరు సురేష్,విష్ణు, సంధ్య, భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ నాదే..

### రాయపురం సాంబయ్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేసముద్రం మండలంలోని ఉప్పర్పల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి రాయపురం సాంబయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ తనకే వస్తుందని, ప్రజల మద్దతు ఉన్న నాయకుడిగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పరిచయమున్న నేతలలో గిరిజన ఆదివాసీ బిడ్డగా తనను ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ఏకలవ్య (ఎరుకల) సంఘం జాతీయ అధ్యక్షుడు రాయపురం సాంబయ్య ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణా జిల్లాల్లో ఉన్న 2 ఎస్టీ నియోజక వర్గాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఒకటని, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆదివాసీ జనాభా అధికంగా ఉన్న, ఆదివాసీలను వెనుకకు నెట్టి బంజారా వారికే ప్రాతినిధ్యం ఇచ్చి రాజకీయంగా సామాజికంగా ఆదివాసీ బిడ్డలను ఓటు బ్యాంక్ రాజకీయాలకు వాడుకుంటూ ఉన్నారని మండిపడ్డారు. అన్ని పార్టీలు ఆదివాసీలను పైకి రానియ్యకుండ రాజకీయంగా తొక్కేస్తునారని ఆయన తన అవేదన వ్యక్తం చేశారు. ఒక ఆదివాసీ గిరిజన తెగకు నాయకుడిగా ఉండి ఎల్లప్పుడు ప్రజల్లో తిరుగుతూ ఆదరణ పొందిన నన్ను కుల, మతాలకు అతీతంగా ప్రజలు కోరుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని అనేక నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వెంట నడిచి వారి గెలుపు కోసం కృషి చేసిన నన్ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి తనకే మహబూబాబాద్ సీటు ఇస్తుందని అందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దల నుంచి కూడా తనకు సహకారం లభిస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కట్ట పాపయ్య, రాయపురం సంపత్, రాగం మల్లయ్య, కట్ట వెంకన్న, కట్ట మహేష్, కోట యేల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 7న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం

## పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణ వేణి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దేశంలో మొదటి నుంచి మార్చి 8ని కమ్యూనిస్ట్, విప్లవ మహిళా సంఘాలు పోరాట స్ఫూర్తితో నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో పోరాడి సాధించుకున్న విజయాలకు, సంకేతంగా భవిష్యత్ లో చేపట్టాల్సిన పోరాటాలకు, కర్తవ్యాలకు రూపొందించుకోవడానికి ప్రతి సంవత్సరం ఏదో ఒక అంశంపై మార్చి 8ని గ్రామగ్రామన ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర కార్యవర్గం పిలుపునీచ్చింది. అ పిలుపులో భాగంగా మహబూబాబాద్ మండలం, లక్ష్మి పురం (బి)గ్రామంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ఈ నెల 7న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించు సభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణ వేణి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు విపరీతంగా పెరిగాయని అందులో భాగంగా 2024లో రాజ్యాంగ హక్కులను ధ్వంసం చేస్తూ, మహిళల హక్కులను కాలరాస్తున్న బీజేపీ, దాని మిత్ర పక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదామనే నినాదంతో మహిళలలు ఉద్యమించాల్నారు. అందు కోసం ఈ నెల 7న మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు ముఖ్య వక్తగా పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి. సంధ్య హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుంచిమహిళా లోకం కదం తొక్కి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పీవోడబ్ల్యూ నాయకురాలు, స్థానిక మాజీ వార్డు సభ్యులు చారి విమల, జ్యోతి, భద్రమ్మ, సక్కులు, శారదా, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దీపాదాస్ మున్షీని కలిసిన భూపాలపల్లి ఎమ్మెల్యే



**వరంగల్ వాయిస్, హనుమకరొండ :** గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీని సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు దబ్బెట రమేష్, కాంగ్రెస్ నాయకులు వేణు రావు, టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ తదితరులు ఉన్నారు.

## బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** ఎన్ వైకేఎస్ నర్సంపేట ఆధ్వర్యంలో స్థానిక నర్సంపేట డిగ్రీ కళాశాలలో ఘనంగా " బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ " నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన టీమ్ లకు బహుమతులు ప్రదానం చేసినట్లు ఎన్ వైకేఎస్ నర్సంపేట యూత్ కోఆర్డినేటర్ పురుషోత్తం యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, (కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ) యువతను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తుంది. క్రీడలు మానిసిక, శారీరక మానసిక ఉల్లాసానికి పని చేస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిట్ నెస్ కు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. నెహ్రూ యువ కేంద్రంలో అధ్వర్యంలో యువతను క్రీడా రంగంలో, సామాజిక రంగాల్లో ప్రోత్సహించడానికి విశేషమైన కృషి చేస్తుందన్నారు. జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ సారధ్యంలో గడిచిన 3ఏళ్లలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## కరాటేలో వాణి విద్యార్థుల ప్రతిభ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో వాణి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జి.రుద్విక్ రోషన్, కె.రేవంత్, సీహెచ్ రేవంత్, కె.రూపేష్ బంగారు పథకాలు సాధించగా కె.నిహాల్, బి.సుశాంత్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సామల స్వరూప, సామల సుధాకర్ లతో పాటలు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

### మెరీనా గ్లోబల్ స్కూల్ విద్యార్థులు..

కరాటే ఛాంపియన్ వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో మెరీనా గ్లోబల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ఛాంపియన్ షిప్ సాధించారు. ఆదివారం నిర్వహించిన ఈ పోటీల్లో చైతన్య, లాస్యలు బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సామల మురళీకృష్ణతో పాటు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



## బల్దియా ప్రజావాణిలో 76 వినతుల స్వీకరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తో పాటు బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుంచి 76 వినతులను స్వీకరించి సత్వర పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా ఇంజనీరింగ్ 16, హెల్త్ అండ్ సానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)-14, టౌన్ ప్లానింగ్ -40 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ఓ డా.రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం,హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, డీసీపీ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల క్రీడా పోటీల ప్రారంభం



**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని గిరిజన భవనం లో "మార్చి, 8న" అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు, రేపు ములుగు జిల్లా మహిళా ఉద్యోగులందరికీ చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, షటిల్, టెన్నికాయిట్, అంత్యాక్షరి, టగఫ్ వార్ క్రీడా పోటీలు జిల్లాలోని గిరిజన భవన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా మహిళా ఉద్యోగులందరూ ఈ పోటీలలో పాల్గొనాలన్నారు. ఉద్యోగులకు విధులలో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, జిల్లా మైనారిటీ అధికారి ప్రేమలత, కలెక్టరేట్, ఆర్డీవో, జిల్లా లోని మహిళ ఉద్యోగులుతదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తేజశ్రీకి సత్కారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అనంతలక్ష్మి గవర్నమెంట్ ఆయుర్వేదిక్ కాలేజీ 2017 బ్యాచ్ లో బీఏఎంఎస్ టాపర్ గా నిలిచిన డాక్టర్ బుదారపు తేజశ్రీని శివనగర్ లోని మహాలక్ష్మి విహార పరపతి సంఘం పక్షాన సోమవారం సత్కరించారు. శాలువాను కప్పి, పూల బొకేను, మెమెంటో ను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శామంతుల భిక్షపతి, సలహాదారులు బుదారపు భాస్కర్, ఆడెపు సాంబమూర్తి, సంఘ సహాయ కార్యదర్శి మాచర్ల కిషన్, పాలక మండలి సభ్యులు కుడికాల మనోహర్, కందగట్ల గణేష్ బాబు, మాచర్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఏపీఓ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని తాడిచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పెంజెరువులో జరుగుతున్న ఫిష్ బ్రీడింగ్ పనులను సోమవారం ఏపీఓ గిరి హరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఫిష్ బీడింగ్ పనులు చేయడం వలన చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా మండలంలోని జాబ్ కార్డు హోల్డర్స్ అందరూ 100 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కాల్వ సుమలత, మేడగాని రాజయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన రఘునాథపల్లి ఎస్ఐ



**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డి నరేష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను అందజేశారు.

## మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ కోరారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలో సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తే నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. కానీ గత పదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పథకాన్ని ఎత్తి వేయటానికి అనేక కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. గడిచిన పదేళ్ల కాలంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి అత్యల్పంగా నిధులు కేటాయించడం, అంతే కాకుండా కూలీలకు పని ప్రదేశాలలో పనులను పర్యవేక్షించడానికి డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తామని చెప్పడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణలో సెల్ టవర్ లు సరిగా పనిచేయని పరిస్థితులలో ఉపాధి కూలీల పనుల ఫొటోలు అప్ లోడ్ చేయకపోవడం వల్ల వేతనాలు సరిగా అందడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ కల్పన చేయలేదన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు తెచ్చి దేశంలోని ప్రతి ఒక్కరికీ రూ.15 లక్షలు బ్యాంకు ఖాతాలో వేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు సక్రమంగా వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలలో ఉపాధి హామీ సదస్సులు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో పేదల స్వాధీనంలో ఉన్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని, అలాగే పేదల స్వాధీనంలో ఉన్న సాగు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సృజన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.జంగయ్య, యేసు, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, హనుమకొండ జిల్లా సీపీఐ కార్యదర్శి కర్రె భిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మద్దెల ఎల్లేష్, మంచాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ మారథాన్ పోటీల్లో రాణిస్తున్న డాక్టర్ దంపతులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండకు చెందిన దంపతులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ తులసి ఇరువురు వృత్తిరీత్యా దంత వైద్యులైన మారథాన్ పరుగుపై ఉన్న అభిరుచితో ఈ డాక్టర్ దంపతులు విదేశాల్లో నిర్వహించే మారథాన్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటూ పరుగును విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. ఈ దంపతులు అంతటితో అగకుండా ప్రపంచంలో జరిగే ఆరు ప్రధాన మారథాన్ పరుగు పోటీల్లో 2017 నుంచి బోస్టన్, లండన్, చికాగో, బెర్లిన్,న్యూయార్క్ నగరాల్లో నిర్వహించిన మారథాన్ పోటీల్లో పాల్గొన్నారు. నిన్న టోక్యో నగరంలో నిర్వహించిన మారథాన్ పోటీల్లో పాల్గొని 42.2 కిలో మీటర్ల పరుగును పూర్తి చేయడంతో ఈ డాక్టర్ దంపతులకు స్టార్ సిక్స్ ఫినిషర్స్ గా గుర్తిస్తూ మారథాన్ నిర్వాహకులు మెడల్స్ ప్రదానం చేశారు.


## రిఫ్రిజిరేటర్ రిపేర్ షాప్‌లో అగ్నిప్రమాదం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక నయీంనగర్ లో అశ్విని రిఫ్రిజిరేటర్ రిపేర్ షాప్ లో సోమవారం కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే హుటాహుటిన అగ్ని మాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అలాగే పక్కనే ఉన్నటువంటి బిల్డింగ్స్ కు మంటలు వ్యాపించకుండా తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సమరుగా 20 పాత రిఫ్రిజిరేటర్ లు, వాషింగ్ మెషిన్ లు కలిపోయాయి. సుమారుగా 4.5 లక్షల అస్తి నష్టం జరిగింది. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని ఫైర్ ఆఫీసర్ ఏ నాగరాజు, సిబ్బంది రూప్ సింగ్, కె. వెంకటేశ్వర్లు, ఎండీ రహీమ్, జి బాబు తెలిపారు.

# సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ సీ హెచ్. మహేందర్ జి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. నేడు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం మూడు (35) దరఖాస్తులు రాగా (30 ) రెవెన్యూ , (05) ఇతర శాఖకు చెందినవి ఉన్నాయి. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లా, నియోజకవర్గం సమవేశం నిర్వహించనున్నందున, వివిధ శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేసి మంగళ వారం కలెక్టరేట్ లో అప్పగించలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఓ శ్రీనివాస్ కుమార్, వైద్య అధికారి అలేం అప్పయ్య , డీఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, ఎల్ డీఎం రాజ్ కుమార్, డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, డీపీఓ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

### పట్టింపులేని ఆబ్కారీ శాఖ



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మండల కేంద్రంలో రెండు లైసెన్సుడ్ మద్యం షాపులకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. కాగా రెండు మద్యం షాప్ ల యజమానులు సిండికేట్ గా ఏర్పడి ఒకటి మద్యం ప్రియులకు..మరొకటి బెల్ట్ షాపులకు కేటాయించారు. దీంతో గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. బెల్ట్ షాప్ ల యజమానులు మద్యంను కల్తీ చేసి ఎరులై పారిస్తున్నారు. కల్తీ మద్యం తాగిన యువకులు అనారోగ్యం పాలై చిన్న వయసులోనే ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించింది. అయినప్పటికీ పట్టించుకోవాల్సిన ఆబ్కారీ శాఖ మద్యం షాప్ యజమానులు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి వారికి ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అలాగే ఆబ్కారీ శాఖ అధికారులు చేయాల్సిన డ్యూటీని మద్యం షాప్ యజమానుల ప్రైవేట్ సైన్యం రైడింగ్ పేరుతో..బెల్ట్ షాప్ నిర్వాహకుల ఇండ్లపై దాడులు చేస్తున్నారు. దాడులు చేస్తున్న క్రమంలో దొంగతనాలు సైతం చేస్తున్నట్లు మండలంలో చర్చించుకుంటున్నారు. అదేవిధంగా భర్తను కోల్పోయి బెల్ట్ షాపులను నిర్వహిస్తున్న మహిళలను సైతం ఈ ప్రైవేట్ సైన్యం లోబర్చుకుంటున్నట్లు సమాచారం. ఇంత తంతు జరుగుతున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల సభలో బెల్ట్ షాపుల రద్దుపై చేసిన తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

## సిబ్బంది లేక ఇబ్బందులు



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు ఏజెన్సీ ప్రాంతంలో పెద్ద దిక్కుగా ఉన్న జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉండటం వల్ల ఉన్న సిబ్బంది నిత్యం వస్తున్న పేషెంట్లకు సరైన వైద్యం అందియలేకపోతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల అధ్యక్షుడు రమేష్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు రోజుకు నాలుగైదు వందల మంది ఓపీ పేషెంట్స్ ఐపీ ఎక్కువగా ఉండటం వల్ల వైద్యం అందించడంలో చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ములుగు ఆసుపత్రి డీఎన్ఏ నందున ఇక్కడున్న స్టాఫ్ నర్సులు రెగ్యులర్ కావడం వలన మన పక్కన ఉన్న జిల్లా భూపాలపల్లి ఆస్పత్రికి ఎక్కువమంది నియమింపబడ్డారు. ములుగును ఇంతకు ముందు 317 జీవో ప్రకారం వారి వారి జోన్ పరిధిలో గల ఆసుపత్రికి వెళ్లారు. కాబట్టి, ఇక్కడ కాళీ ఏర్పడింది. నిత్యం రోగులకు వైద్య సేవలు అందించినప్పటికీ ఉన్న సిబ్బంది వారికి సరైన న్యాయం చేయలేకపోతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి సీతక్కకు యూనియన్ తరపున వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. వారు స్పందించి వెంటనే ప్రిన్సిపల్ సెక్రెటరీ చెప్పారు. అయినా కూడా ఇంతవరకు సిబ్బంది రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సిబ్బంది కొరత వాస్తవమే..

### డాక్టర్ జగదీష్

మేము ఏమి చేయలేని స్థితిలో ఉన్నాం. సిబ్బందికి పని భారమైనప్పటికీ సేవలు అందిస్తున్నాం. ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య, వార్డుల సంఖ్య పెరగడం వల్ల మనకు వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో చాలా ఇబ్బందిగా ఉంది. మేడారం జాతరకు ముందు మేము ఈ సమస్యను మంత్రి సీతక్కదృష్టికి తీసుకెళ్లాం. ఇప్పటికైనా మంత్రులు, కలెక్టర్ చొరవ తీసుకొని ములుగు ఏరియా హాస్పిటల్ కు సిబ్బందిని అందించాలి.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన వంగ రాంబాబు గౌడ్ అన్నారం గ్రామంలో సుమారు 400 మందికి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల, జిల్లా నాయకులు, టౌన్ అధ్యక్షులు కోసం రామచందర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, పార్టీ అభిమాన నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఎమ్మార్పీఎస్ సభను సక్సెస్ చేయాలి

**వరంగల్ వాయిస్, కాటారం :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఈనెల 8న నిర్వహించ తలపెట్టిన పెద్దపల్లి జిల్లా స్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశ సభను విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఒక ప్రకటనలో కోరారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చిరంజీవి మాదిగ తెలిపారు. కాటారం మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజల నుంచి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తొర్రూరు మండలం హచ్చు తండ గ్రామస్తులు గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ లో చెత్త వేయడం వలన ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అక్కడి డంపింగ్ యార్డు ను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాపాడాలని కోరారు. గార్ల మండలం ఇందిరా నగర్ కు చెందిన ఆకారపు శోభ తను దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నానని, కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని బతుకుదెరువుకు ఏదైనా ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. నేడు నిర్వహించిన గ్రీవెన్స్ లో (169) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్పీ సీఈఓ రమాదేవి, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగుతున్న గులాబీ నేతలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, పది మంది కౌన్సిలర్లు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ కౌన్సిలర్లలో పోరండ్ల సంతోష్, పసుల లావణ్య, నల్లెల జ్యోతి, బొచ్చు సారయ్యతో పాటు మరొకరు ఉన్నట్లు తెలిసింది. పరకాల జడ్పీటీసీ మొగిలి కూడా కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. వీరంతా సోమవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నేత దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో కండువా కప్పుకునేందుకు సోమవారం ఉదయం హైదరాబాద్ కు బయలుదేరారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**వరంగల్ వాయిస్, సంగెం :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తిమ్మాపురం గ్రామానికి చెందిన దాత నూర సుహాసిని, రమేశ్ ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్, తదితర ఇతర సామాగ్రి మెటీరియల్ వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు స్టేషనరీ ,మెటీరియల్ అందించడం చాలా సంతోషకరమని విషయమని అదే విధంగా స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పి.సుధాకర్, డి శ్యామ్ కుమార్, పి ఆనంద్, ఏ వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్, టి కిరణ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

**వరంగల్ వాయిస్, కాటారం :** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా ములుగు జిల్లాలలో ఆరేసి చొప్పున విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లా నుంచి ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురకు లక్కిడిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్టు వివరించారు. హైదరాబాదు బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ లో మొదటి తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నారు. కోయ మూడు సీట్లు, సుగాలి, లంబాడి రెండు సీట్లు, ఇతర ట్రైబ్స్ ఒకరు రిజర్వేషన్లు ఉన్నట్లు వివరించారు. మార్చి 11 నుంచి ఐటీడీఏ ములుగు జిల్లా ఏటూరునాగారంలో దరఖాస్తు ఫారంలకు సంప్రదించి, 17 మార్చి లోగా దరఖాస్తులను కార్యాలయంలో అందజేయుటకు ఆఖరు తేదీగా పేర్కొన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కాంగ్రెస్ అరు గ్యారెంటీల సేవా కేంద్రాన్ని మండల పరిషత్ కార్యాయంలో సోమవారం ఎంపీపీ బి. రాణీ బాయి రామారావు రిబ్బిన్ కట్ చేసి ప్రారంభిచారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన అరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సేవా కేంద్రం ప్రారంభించామని ఎంపీపీ బి. రాణీబాయి రామారావు అన్నారు. ప్రజాపాలన గ్రామ సభ రోజు గ్రామంలో లేని వారు, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు దరఖాస్తు చేసుకోవాలని, ప్రజాపాలన దరఖాస్తులో తప్పులను సరిచేసి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సేవా కేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీపీ బి.రాణీబాయి రామారావు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అకుతోట సుధాకర్, ఎంపీఓ ప్రసాద్, కార్యాలయ సూపరిండెంట్ శ్రీధర్, సిబ్బంది అరుణ్ కుమార్, శ్రీహరి, శ్రీకాంత్, కార్యదర్శులు రాజ్ కుమార్, మంజూరు అహ్మద్, అంజలి, రాజు, సతీష్, రమేష్, దామోదర్, అటెండర్ రమేష్ పాల్గొన్నారు

## హార్టికల్చర్ ఆఫీసర్‌గా భీముని స్రవంతి ఎంపిక



**వరంగల్ వాయిస్, మల్హర్ :** హార్టికల్చర్ ఆఫీసర్ ఉద్యోగానికి గత సంవత్సరం జూన్ నెలలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్ష ఫలితాలు ఇటీవల వెలువడగా మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన భీముని స్రవంతి హార్టికల్చర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైంది. రుద్రారం గ్రామానికి చెందిన భీముని రాజయ్య రమ దంపతుల కుమార్తె స్రవంతి రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్ సాధించి గెజిటెడ్ ఆఫీసర్ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్రవంతి నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోనున్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**వరంగల్ వాయిస్, మల్హర్ :** ఎమ్మార్పీఎస్ (టీఎస్) మల్హర్ మండల అధ్యక్షుడిగా మంత్రి రాజబాబు, ఉపాధ్యక్షుడిగా అడ్డూరి రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య నూతన కమిటీకి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి రాజబాబు మాట్లాడుతూ తన ఎన్నికకు కృషి చేసిన జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీ ఆదేశాల మేరకు పని చేస్తానని ఈ సందర్బంగా వారు తెలిపారు.

## బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సాయం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి టీఎన్జీవోస్ కాలనీ ఫేజ్-2లోని కమ్యూనిటిహాల్ లో వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన నిరుపేద అమ్మాయి స్పందనకు కళాశాల ఫీజు చెల్లించడానికి దాతలు ప్రముఖ పద్య కవి కుందావజ్జల కృష్ణమూర్తి రూ. 20,000/-ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదని, అందివచ్చిన చేతులతో అవకాశాలను మెరుగుపరచుకొని విద్యార్థులు జీవితంలో ఎదగడం నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా సహకారం అందిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు కొక్కుల కృష్ణ, అనంతుల ఉష, అంజనీదేవి, కార్తీకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మహిళా దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపు మధ్యాహ్నం 3 గంటలకు వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య హాజరవుతారని, అదే విధంగా జిల్లా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, సంధ్యారాణి, వివిధ డిపార్ట్ మెంట్ లకు చెందిన మహిళా జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. కాబట్టి, ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై మహిళా దినోత్సవ వేడుకలను దిగ్విజయం చేసి మహిళా చైతన్యాన్ని చాటుకోవాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** మండంలోని శాయంపేట గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మరణించిన గాలి.యాకమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు అల్లం మరెడ్డి పరామర్శించి కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం. బాలకిషోర్ రెడ్డి పంపించిన రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశరు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, సాయిలి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకుల రుద్ర ప్రసాద్, కందికొండ రాజకుమార్, పార్టీ గ్రామ అధ్యక్షులు జూల రమేష్, దాడి శివ, అల్లం అశోక్, గాలి వీరయ్య, కొంగర పైడి, కొంగర సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మల్హర్‌లో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలో రేపు రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ఉంటుందని ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు ఒక పర్యటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తాడిచెర్లలో నిర్మించిన నూతన తహశీల్దార్ కార్యాలయంతో పాటు దుబ్బపేట కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల హాస్టల్ భవనాన్ని ప్రారంభించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేస్తారని వారు తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో నూతన తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.




# కేక పుట్టిస్తుంది

ఇప్పుడు మంచి విజయం కోసం ఎదురు చూస్తున్న నటుల్లో గోపీచంద్ ఒకరు. అతనిప్పుడు ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. హర్ష దర్శకత్వం వహిస్తున్నారు, కె కె రాధామోహన్ నిర్మాత. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటించారు. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ విడుదల వేడుక హన్మకొండ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కథానాయకుడు గోపీచంద్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత మిా అందరినీ చూడటం చాలా ఆనందంగా వుంది. ఇన్నేళ్ళ నుంచి నన్ను మిా గుండెల్లో పెట్టి చూసుకుంటున్న మిా అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని చెప్పారు. 'భీమా' సినిమా గురించి చెపుతూ, ఈ సినిమా మొదలుపెట్టడానికి మా కో ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు కారణం. ఆయనే దర్శకుడు హర్షని నాకు పరిచయం చేశారు. 'భీమా' అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది, ప్రతి సన్నివేశం చాలా బావుటుంది అని చెప్పారు గోపీచంద్. 'నేను సాధారణంగా ఇలా చెప్పాను... కానీ ఈ సినిమా కేక పుట్టిస్తుంది. అందులో సందేహం లేదు. ఇంత బాగా సపోర్ట్ చేసిన నిర్మాత రాధమోహన్ గారికి ధన్యవాదాలు,' అని చెప్పారు గోపీచంద్. ఈ సినిమాకి సంగీత దర్శకుడు రవి బస్రూర్ అద్భుతమైన సంగీతం ఇచ్చారని అతన్ని కొనియాడారు గోపీచంద్. ఈ 'భీమా' సినిమాకి వేరే లెవల్ లో సంగీతం కొట్టాడు. అలాగే యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్ లక్ష్మణ్, వెంకట్, రవి వర్మ చాలా ఎక్స్ ట్రార్డినర్గీ ÷ట్ సీక్వెన్స్ ఇచ్చారని చెప్పారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్స్ గొప్పగా అలరిస్తాయి. అజ్జు చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశాడు. తను చాలా మంచి రైటర్ అవుతాడు అని తన సినిమా ఈసారి విజయం సాధిస్తుందని చాలా నమ్మకంగా చెప్పారు గోపీచంద్.

# శ్రీలీలను పక్కన పెట్టారా ?

తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పుడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. గత సంవత్సరం శ్రీలీల చేసిన సినిమాలు వరసగా 'స్కంద', 'భగవంత్ కేసరి', 'ఆదికేశవ; 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' అలాగే ఈ సినిమాలకి కొనసాగింపుగా ఈ సంవత్సరం సంక్రాంతికి 'గుంటూరు కారం' విడుదలైంది. రెండు రోజుల క్రితం నితిన్, వెంకీ కుడుములు సినిమా 'రాబిన్ హుడ్' సినిమా షూటింగ్ గురించి తాజా సమాచారం ఇస్తూ ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు.





# 19 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న తమన్నా

తన నటనతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారు నటి తమన్నా. ఆమె సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 19 ఏళ్లు పూర్తయింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నటి కాజల్ అగర్వాల్ శుభాకాంక్షలు చెబుతూ అభిమానులు ఎడిట్ చేసిన తమన్నా పోస్టర్లను షేర్ చేశారు. దీనికి తమన్నా రిప్లై ఇచ్చారు. 'థాంక్యూ కాజు. ఇన్ని సంవత్సరాల నుంచి నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేనిప్రేమను పంచావు. నీ లాంటి స్నేహితురాలు ఉండడం వల్లే నా కెరీర్ హాయిగా కొనసాగుతోంది. అభిమానుల అద్భుతమైన అంకితభావం, వాళ్ల ఉత్సాహం నాకు రెట్టింపు శక్తినిస్తాయి. మిా అందరికీ నచ్చే చిత్రాలను అందిస్తానని హామీ ఇస్తున్నా. రానున్న సంవత్సరాలు ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందిస్తాయని ఆశిస్తున్నా' అని రిప్లై ఇచ్చారు. తమన్నా 2005లో హిందీ సినిమా 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అదే ఏడాది 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్ర హీరోల సరసన నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌లలో నటిస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'ఓదెల 2'లో తమన్నా ప్రధాన పాత్రధారిగా నటిస్తున్నారు. అశోక్‌తేజ దర్శకుడు. సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి మధు క్రియేషన్స్ పతాకంపై డి.మధు నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# అంబానీ ఇంట పెళ్లి వేడకల్లో బిగ్ బీ

అంబానీ ఇంట జరుగుతున్న పెళ్లి వేడుకలు అద్భుతంగా ఉన్నాయని బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ ప్రశంసించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చెంట్ ప్రీవెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. గుజరాత్ జామ్‌నగర్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అనేకమంది సినీ తారలు పాల్గొన్నారు. అమితాబ్ బచ్చన్ కుటుంబసమేతంగా ఈ వేడుకలకు హాజరయ్యారు. తిరిగి ముంబయి వెళ్తూ తన బ్లాగ్‌లో నోట్ రాశారు. 'అట్టహాసంగా నిర్వహించిన వేడుకలతో పాటు, వంతారా ఏర్పాటు చేయాలన్న ఆలోచన ప్రశంసనీయం. ఈ వేడుకలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. వంతారా సమగ్ర జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం. గాయపడిన జంతువుల్ని కాపాడటం, చికిత్స అందించి వాటికి పునరావాసం ఏర్పాటు చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు. ఇలాంటి ఒక కృత్రిమ అడవిని ఏర్పాటు చేసి వన్యప్రాణుల్ని కాపాడాలన్నది మంచి ఆలోచన. మీరందరూ దీనిని సందర్శించాలి. ఇదో గొప్ప అనుభవం' అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. అనంత్-రాధికల ప్రీవెడ్డింగ్ వేడుకల్లో రణ్‌బీర్-అలియా, దీపికా-రణ్‌వీర్ సింగ్, కరీనా కపూర్-సైఫ్ అలీ ఖాన్ తదితర బాలీవుడ్ జంటలు ప్రత్యేకంగా డాన్స్ చేసి సందడి చేశాయి. బాలీవుడ్ ఖాన్స్ త్రయం సల్మాన్, షారుక్, ఆమిర్‌తో కలిసి హీరో రామ్ చరణ్ 'నాటునాటు' పాటకు స్టెప్పులేసి అలరించారు. వీరితోపాటు అక్షయ్‌కుమార్, జాన్వీ కపూర్, అనన్య పాండే, సారా అలీఖాన్, ఖుషీ కపూర్..తదితరులు ఈ వేడుకకు హాజరయ్యారు.



# పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి**

**వరంగల్‌లో 2750 కుటుంబాలు సీపీఐలో చేరిక**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, సీపీఐతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం జక్కలొద్దిలో గుడిసెలు వేసుకున్న 2700 కుటుంబాలు వివిధ పార్టీల నుంచి సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్. బాలమల్లేష్ పార్టీ కండువాలు కప్పి సీపీఐలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బూర్జువా పార్టీలు అధికారం కోసమే పని చేస్తాయని, ఆ పార్టీలకు ఎన్నికలపుడే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని అన్నారు. కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. దేశంలో వందేళ్లుగా అనేక త్యాగాలతో పునీతమై సజీవంగా ఉన్న పార్టీ సీపీఐ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వేలాది మంది త్యాగాలతో ప్రజల కోసమే పనిచేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం లక్షలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐది మాత్రమేనన్నారు. వరంగల్ లో ఎం. కాళిదాస్, హనుమకొండలో బీఆర్ భగవాన్ దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని గుర్తు చేశారు. సీపీఐ నాయకులు నిరంతరం పేదల గురించే ఆలోచిస్తారని, గాలి, నీరు, భూమి, ఆకాశం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలమల్లేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమన్నారు. అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే ఉన్నా ప్రజలందరి గొంతుకగా నిలిచారని, కార్మిక, శ్రామికుల గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, నాయకులు సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, సంగి ఎలేందర్, ఏశబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐలో 2750 కుటుంబాలు చేరిక..

ఈ సందర్భంగా రామ సురేందర్ నగర్ కమిటీ సభ్యులు రామ సందీప్, గజ్జ చందు ఆధ్వర్యంలో కలకోటి శ్యామ్, కొత్తూరు అనిల్ రాజు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,కోట విజయ్ కుమార్, తుల బాబు, కార్తీక్, కొంగర వశీ, కోమల, రేణుక, ఎం. లావణ్య, అనూష,సమలత, స్వప్న, ప్రమీల, వజ్ర, సరిత, సుకన్య, షాహిని, రాజు, రేవతి , ప్రవలిక, దాసారపు అనిల్, శంకర్ తదితరులతో పాటు 2750 కుటుంబాలు సీపీఐలో చేరారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి

వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, హైదరాబాద్

# మెట్టుగుట్ట మహాశివరాత్రి గోడ పత్రికల ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, మడికొండ :** చారిత్రక మెట్టుగుట్టపై దక్షిణ కాశి హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రంలలో మహాశివరాత్రి జాతరలో భాగంగా సోమవారం వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజుచే మహాశివరాత్రి జాతర గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే .శేషు భారతి, ఆలయ అర్చకులు రాగిచెడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పైడిపాల రఘుచందర్, శేఖర్ రావు, కుర్ల మోహన్, బైరి లింగమూర్తి, పల్లపు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీగా నిరంజన్‌కే బీఆర్ఎస్ అధిష్ఠానం సానుకూలం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో గుడ్డు కాల పరిస్థితి దృష్ట్యా బహుముఖ ప్రజ్ఞాశాలి, కాకతీయ యూనివర్సిటీ ఉద్యమకారుడు, బీఆర్ఎస్వీ వ్యవస్థాపక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ ఇంచార్జి డాక్టర్ బి నిరంజన్ కు వరంగల్ పార్లమెంటు సీటు బీఆర్ఎస్ పార్టీ ఇవ్వడం వల్ల గెలుపు సులువు అవుతుందని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు విశ్వసినీ వర్గాల సమాచారం. నిరంజన్ టిఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడిగా, యూనివర్సిటీ అధ్యాపకుడిగా, ఫ్రీ లాన్స్ జర్నలిస్టుగా, సినిమా రచయితగా, ఐకేపీలో గతంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా ఇలా అన్ని వ్యవస్థలతో కలిసి పనిచేయడం విస్తృతమైన సంబంధాలు ఉండడం వల్ల ఆ వర్గాలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థి, మేధావులు, జర్నలిస్టులు, డ్వాక్రా మహిళలు వారి గెలుపు కోసం కలిసి వస్తారు. గత అసెంబ్లీ ఎన్నికలలో దూరమైన ఈ వర్గాలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి దగ్గర అవుతాయని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. అలాగే బీఆర్ఎస్ లో ఉన్న కొత్త పాత క్యాడర్ కూడా నూతన ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పాటుపడతారని పార్టీ అంచనా వేస్తున్నట్టు తెలిసింది.

# నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

**ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలను వంద రోజుల్లోనే అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సెంటర్ లో గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులకు జీరో బిల్లుల జారీ కార్యక్రమాన్ని , విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ఇప్పుడు మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని , వంద రోజు ల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల్లో నిరుద్యోగులను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు 30 వేల ఉద్యోగ నియమాకాల ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ం

# ప్రజావాణిలో వినతుల స్వీకరణ

**ప్రజల నుంచి 207 దరఖాస్తులు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్ఓ వై.వి గణేష్, వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం 207 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com